# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 13 | జనవరి, 2026 | పేజీలు :08


## వివేకానంద బోధలు మార్గదర్శకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని, సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశకమని, విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డీఓ హరికృష్ణ, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది సాగర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో

# భక్తులు భారీగా పాల్గొనాలి

### రాష్ట్ర రవాణా, బిసిసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్







**ప్రజాపక్షం/బీమదేవరపల్లి :** శ్రీ భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో ( బ్రహ్మోత్సవాలు) భక్తులు భారీగా పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేడోక ప్రకటనలో తెలిపారు. కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీన ప్రారంభం అయ్యాయని తెలిపారు. పదో తేదీన స్వామివారి కళ్యాణోత్సవం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామి వారి కల్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని, ఈ నెల 9 నుండి 18 వ తేదీ వరకు జరిగే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు సుమారు నాలుగు నుండి ఐదు లక్షల వరకు భక్తులు హాజరవుతారనే అంచనా ఉందన్నారు. ఆలయంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారిని భక్తులు దర్శించుకునేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేశారని. ప్రత్యేక, ధర్మ, వీఐపీ, అభిషేకం దర్శనాలకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేశారని, భక్తుల కోసం చలువ పందిళ్లను సిద్ధం చేయడంతో పాటు భక్తులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని. తీర్థ స్నానాలు ఆచరించేందుకు నీటి సదుపాయాన్ని ఏర్పాటు, ఆలయంతో పాటు ప్రాంగణం చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరణ, ఆలయ కూడలి వద్ద 20 లక్షల రూపాయలతో నిర్మించిన త్రిశూలం ను ఈనెల 10వ తేదీన ప్రారంభించడాం జరిగినదన్నారు. ఆలయానికి వెళ్లే మార్గంలో నిర్మించిన త్రిశూలం భక్తులను ఆకట్టుకుంటుందని, ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని, 350 మంది పోలీసులు కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తారని, ఆలయం వద్ద పరిసరాల ఎప్పటికప్పుడు పరిశుభ్రతకు దాదాపుగా 150 మంది పారిశుధ్య కార్మికులు, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అక్కడే వైద్య సేవలను అందించే విధంగా చర్యలు చేపట్టారు. షిఫ్టుల వారిగా వైద్యులు సిబ్బంది ఆలయానికి దర్శన నిమిత్తం వచ్చే భక్తులకు వైద్య సేవలను అందిస్తారని, ఆలయంతో పాటు ప్రాంగణం, చుట్టుపక్కల దాదాపుగా 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ, ఆలయంలో భక్తుల కోసం కోడెలు అందుబాటులో ఉండగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అదనంగా వేములవాడ నుండి ప్రత్యేకంగా 8 కోడెలను తెప్పించడం జరిగిందన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేశారని, కాగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ భద్రకాళి సమేత స్వామి వారిని దర్శించుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**ప్రజాపక్షం / రాయపర్తి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు మొత్తం 28లక్షల03 వేల 248రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతు పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని అన్నారు.పేద,బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే నియోజకవర్గాన్ని 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు చేయడం జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందుతోందన్నారు. అనంతరం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఊకల్ గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల కింద 20 లక్షల రూపాయలతో వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖానలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో సాంబశివరావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, వర్ధన్నపేట ఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, సర్పంచ్ లు గారే సహేంద్రా,గుగులోత్ స్వప్న,పెండ్లి మహేందర్ రెడ్డి,చిర్ర వేణు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/ హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించేందుకు అధికారులు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారుల తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను నేరుగా కలిసి విన్నవిస్తూ అర్జీలను అందజేశారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పిన అంశాలను కలెక్టర్ ఓపికగా విన్నారు. అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు మండలాల తహసిల్దార్లతోనూ ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం 110 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు :** గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పర్యటించారు. మండలంలోని సోమారం గ్రామంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను, గుడిబండా తండాలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఖానాపురం గ్రామంలో రూ.15లక్షలతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు, దుబ్బ తండాలో రూ.20లక్షలతో నిర్మించనున్న నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో మంచినీరు, సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాలు ప్రజా ప్రభుత్వంలో అందుతున్నాయని అన్నారు. నూతన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలోటిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, చాపల అనిత బాపురెడ్డి, గంజి విజయపాల్‌రెడ్డి, రామచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, విద్యాకర్ రెడ్డి, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, సర్పంచ్‌లు మైపాషా, విజయ లింబ, అభిరామ్‌నాయక్, రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, పెరటి యాకూబ్ రెడ్డి, జలకం శ్రీనివాస్, ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్‌కుమార్, బిక్షంగౌడ్, లక్ష్మణ్, సోమ్లానాయక్, అశోక్, సతీశ్ పాల్గొన్నారు.

# క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతోనే చీఫ్ మినిస్టర్ కప్

## ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారికెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట** : యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతోనే చీఫ్ మినిస్టర్ కప్ అని,సీఎం కప్–2026 పోటీలను అందరూ విజయవంతం చేయాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా, మండల, డివిజన్, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్–2026 కార్యక్రమంలో భాగంగా టార్చ్ ర్యాలీగా నిర్వహించిన క్రీడా జ్యోతి ర్యాలీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టెస్కాబ్ క్యాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తొలుత జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ముగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని అన్నారు.క్రీడా జ్యోతి ర్యాలీ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడలపై ఆసక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించే ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవుతున్న ఈ తరుణంలో క్రీడలు వారిని సరైన దారిలో నడిపించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను, సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని ఎమ్మెల్యే వివరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత పోటీ తత్వాన్ని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకుంటారని అన్నారు. విజయం సాధించినప్పుడు ఆనందాన్ని, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని తెలిపారు. క్రీడారంగ బలోపేతానికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టి ముందుకు వెళ్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చూపించి ఆయా గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నేటి సమాజంలోని విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాలకు రావాలని, సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడారంగ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవలే హైదరాబాద్ కు క్రీడాకారుడు మెస్సిని తీసుకొని వచ్చారని స్పష్టం చేశారు. చీఫ్ మినిస్టర్ కప్ వంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో రాష్ట్రానికి గొప్ప క్రీడాకారులను అందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతను, క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత పట్టుదలతో సాధన చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చీఫ్ మినిస్టర్ కప్–2026 పోటీలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.

# డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని వినతి



**ప్రజాపక్షం/తొర్రూరు** : పట్టణ కేంద్రంలోని గోపాలగిరి క్రాస్ రోడ్డులో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి.యాకూబ్‌లు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని గోపాలగిరి క్రాస్ రోడ్డులో నిర్మించిన 280డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ వాటిని పంపిణీ చేయడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పేదలందరిని కలుపుకొని దశలవారిగా అనేక పోరాటాలు చేస్తే సీపీఎం పార్టీ నాయకులు పేదలపైన నిర్బంధం చేసి పార్టీ నాయకులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. తొర్రూరు తహశీల్దార్ శ్రీనివాస్‌కు పేదలందరూ కలిసి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు దొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, టి.రవి, అమీర్, జి.సాయిలు, శ్రీను, ధర్మయ్య, వరలక్ష్మి, శ్రీలత, అమీనా, రాధా, నాగమణి, మంజుల, షమీనా, పద్మ, స్వాతి, నాగమణి, కవిత, రాణి పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 79మంది అర్హులైన లబ్ధిదారులకు సోమవారం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యసశ్విని రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి పథకాలను అమలు చేస్తూ ఆసరగా ఉంటున్నారని చెప్పారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా అధికారులు చూడాలన్నారు. ఎలాంటి మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ నజీముద్దిన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తాహసిల్ధార్ కార్యాలయంలో ప్రజాపక్షం నూతన క్యాలెండర్ తాహసిల్ధార్ నాగ భవాని డిప్యూటి తాహసిల్ధార్ కోమలకలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్బంగా తాహసిల్ధార్ నాగ భవాని మాట్లాడుతూ ప్రజలకు అత్యంత కచ్చితంగా సమాజంలో జరుగుతున్న సమస్యలను ప్రభుత్వానికి తెలిపే విషయంలో ప్రజాపక్షం పత్రిక ముందుంటుందని అమే అన్నారు.ఉదయం లేవగానే ప్రతి ఒక్కరిని పలకరించేది న్యూస్ పత్రికలని అందులో ప్రజాపక్షం మంచి కంటెంట్ గల వార్తలను ప్రచురిస్తుందని ఆమే కొనియాడారు.ఈకార్యక్రమంలో ప్రజాపక్షం గూడూరు రిపోర్టర్ కుందూరు కరుణార్ రెడ్డి దిశ రిపోర్టర్ నవనీత్ తదితరులు పాల్గోన్నారు.

# దేశ ఔన్నత్యానికి యువత పాటుపడాలి

### కాటారం డిఎస్‌పి సూర్యనారాయణ




**ప్రజాపక్షం/మహాదేవపూర్;**దేశ ఔన్నత్యానికి యువత పాటుపడాలని,మనిషి జీవితంలో సమయం అత్యంత విలువైనదని దీనిని సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడల ముగింపు కార్యక్రమలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజేతలకు ప్రథమ బహుమతి 20 వేలు,రెండవ బహుమతి 10 వేలు రూపాయలు నగుదు బహుమతులను అందజేసారు.అనంతరం డిఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూళనలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను విజయవంతం చేసిన క్రీడాకారులు,నిర్వహణ కమిటీ సభ్యులు,పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు.యువత దురల్వాట్లకు దూరంగా ఉండి చదువుకుని భవిశ్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు.యువత ఉన్నతికి పోలీసు శాఖ అనేక కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా క్రికెట్ పోటీలను నిర్వహించామని అన్నారు.యువత సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.యువత దుర్వ్యసనాలకు పాల్పడకుండా రోడ్డు భధ్రతా నియమాలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మాసోత్సవాలు నిర్వహిస్తోందని రోడ్డు భధ్రతా నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అలాగే యువత మోబైల్ ఫోన్లకు అలవాటు పడి శారీరక మానసిక ఉల్లాసాన్ని కోల్పోతున్నారని విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించి శారీరక మానసిక ఉల్లాసాన్ని పొందాలని అన్నారు.మోబైల్ ఫోన్లకు అలవాటు పడి సైబర్ మోసాలకు గురౌతున్నారని సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండి ఆర్థికంగా నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త పడాలని అన్నారు.ఖాళీగా ఉండకుండా భవిశ్యత్తుకు బాగుకోసం ఏదైనా పని చేయాలని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సహాయం అందించడంతో రివార్డుతో పాటు ఎదుటివారి ప్రాణాలు కాపాడినవారమౌతామని అన్నారు.యువత కోసం గ్రందాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబును ఈ సందర్భంగా కోరారు.అనంతరం జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు మాట్లాడుతూ జాతీయ యువజనోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించిడం అభినందనీయమని,స్వామి వివేకానంద పనాతన ధర్మం, సర్వమతాల సారాంశం ఒక్కటే అని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.అలాగే క్రీడా మైదానం సర్వమతాల సమ్మేళనానికి చిహ్నామని,క్రీడా మైదాంలో అందరూ కలిసి లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తారని అన్నారు.యువత పెడదోవ పట్టకుండా పోలీసు శాఖ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని,మేముసైతం యువతను సన్మార్గంలో నడిపించడానికి చేయూతనందిస్తామని ముందుకు వస్తున్న పోలీసు శాఖను అభినందించాలని అన్నారు.యువత ఉన్నతంగా ఎదగడానికి పోలీసు శాఖ పోటీ పరీక్షల కోసం శిక్షణ అందిస్తోందని అన్నారు.అలాగే వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఐదు మండలాలలోని 25 గ్రామాలలో వాలీబాల్ కిట్లను అందించడం అభినందనీయమని అన్నారు.సిఐ వెంకటేశ్వర్ రావు మిత్రుడు వినోద్ విదేశాలలో స్థిరపడి గ్రామీణ ప్రాంత క్రీడాలకుల కోసం వాలీబాల్ కిట్లు అందజేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చని అన్నారు.అనంతరం సిఐ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత తనకు తెలియకుండా చట్ట విరుద్ధమైన పనులు చేసి తనకు తెలిసేలోగా బాధపడాల్సి వస్తుందని చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండి జాగ్రత్త పడాలని అన్నారు.క్రీడా స్పూర్తితో పాటు స్నేహభావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు నిర్వహిస్తే యువత చెడు మార్గాలను అనుసరించకుండా నివారించే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,మహాదేవపూర్,పలిమెల, ఎస్సైలు పవన్ కుమార్,సాయి శశాంక్,రమేష్, క్రీడాకారులు,ప్రజలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బోరు వేయించిన వంగర సర్పంచ్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** వంగర గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన గజ్జల సృజన రమేష్, ఎన్నికల్లో గెలిచిన కేవలం నెల రోజుల్లోనే గ్రామ ప్రజల సమస్యలపై స్పందిస్తూ నాలుగో వార్డ్ లో తీవ్రంగా ఉన్న తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు.నాలుగో వార్డ్ లో ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే, సర్పంచ్ గజ్జల సృజన రమేష్ తన సొంత నిధులతో బోరు వేయించారు.ఈ బోరు ద్వారా ప్రస్తుతం స్థానిక ప్రజలకు నీటి సమస్య తీరుతున్నందుకు వార్డ్ ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల మౌలిక సదుపాయాలే తన మొదటి ప్రాధాన్యత అని, వంగర గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్, వార్డ్ మెంబర్లు కాల్వ అంజలి, గజ్జల రమేష్, మారం సతీష్, శ్రీరామోజు మొండయ్య ,బత్తిని రజిత,రఘు నాయకుల మహేష్, గ్రామ పెద్దలు రఘు నాయకుల వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, సతీష్ రెడ్డి,నల్లగోని ప్రభాకర్ గౌడ్, గజ్జల సంజీవ్, రోడ్డ అజయ్, మరి దేవరాజ్, కాల్వ సంపత్, బత్తిన అశోక్,బల్ల రాజేష్,బత్తిని మొండయ్య,స్థానికులు పాల్గొన్నారు.

# అయోధ్యపురంలో షటిల్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో షటిల్ టోర్నమెంట్ అయోధ్యపురం బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13.14.15వ తేదీల్లో జరగనున్నాయని బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యలు తెలిపారు.అందుకుగాను ఎంట్రి ఫీజుగా 500 రూపాయలు కట్టాలని ఇందుకోసం మొదటి బహుమతిగా 10.116 షీల్డ్ రెండొవ బహుమతిగా 5116 షీల్డ్ టోర్నమెంట్‌లో బెస్ట్ టీం కి వారికి 2016 షీల్డ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మ్యాచ్‌లు జరిగే సమయం ప్రతి రోజు సాయంత్రం 6.00 నుండి ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈఅవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




ప్రజాపక్షం/జనగామటౌన్: యువత మాదక ద్రవ్యాలు, మొబైల్ వ్యసనం వంటి దురలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన జీవనం సాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో జమియతుల్ ఉలామా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జల్సా ఎ ఇస్లాహ్ ఎ ముఆషిరా సామాజిక సంస్కరణల సదస్సు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి డిసిపి రాజమహేంద్ర నాయక్, సిఐ సత్యనారాయణరెడ్డితో కలిసి హాజరైన కలెక్టర్ సమాజ హితం కోరే ఇటువంటి సదస్సులు అభినందనీయమన్నారు. యువత మొబైల్‌లో సమయం వృథా చేస్తూ ఆరోగ్యం పాడుచేసుకోవద్దన్నారు. ఈ సదస్సుల్లో జమియతుల్ ఉలామా రాష్ట్ర కార్యదర్శి మౌలానా పీర్ ఖలీఖ్ సాబీర్, ఆఫీస్, అడ్వకేట్ జమాల్ షరీఫ్, అజారుద్దీన్, షాకీర్ హుస్సేన్, రెహమాన్, ఫసి ఉల్ ఇస్లాం, అజీం, అన్సర్, అమనుల్లా, రజి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడి పరామర్శ



ప్రజాపక్షం/కొడకండ్ల: మండలంలోని పాకాల గ్రామానికి చెందిన నారెడ్డి వెంకట్‌రెడ్డి మృతి చెందగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ వారి ఇంటికి వెళ్లి పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కీసర సునీల్‌రెడ్డి, పాకాల సర్పంచ్ తుడి యుగేందర్ రెడ్డి, కడగుట్ట తండా సర్పంచ్ యాకూబ్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, వలబోజు రమేష్, దేశగాని నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి అంజయ్య, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్, సీనియర్ నాయకులు భూక్య వీర్యా నాయక్, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ పరామర్శ

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తాటికాయల ఎల్లయ్య తల్లి తాటికాయల వెంకటనర్సమ్మ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న 7వ వార్డు మెంబర్ పుట్టపురి భాగ్యలక్ష్మి దాస్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేసి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, గ్రామ పెద్దలు, కులసంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ ఎత్తివేసేందుకే యూరియా కృత్రిమ కొరత

ప్రజాపక్షం/వరంగల్: రైతాంగం ఆరుగాలం కష్టించి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని వ్యవసాయం చేసి పంటలను పండించడానికి అనేక అవస్థలు పడుతున్న మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నాయని అందులో భాగంగానే యూరియా కృత్రిమ కొరతను సృష్టించి పంటల దిగుబడి తగ్గేందుకు కారకులు అవుతున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోదీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి దేశీయ వ్యవసాయాన్ని రైతులను దివాలా తీయించేందుకు శతవిధాల ప్రయత్నిస్తుందని, ఈ క్రమంలో నూతన విత్తన చట్టం పేరుతో రైతులకు వ్యతిరేకంగా విత్తన ఉత్పత్తిదారులకు పెట్టుబడుదారులకు అనుకూలంగా విధానాలను రూపొందించిందని తద్వారా సన్నా చిన్నకారు రైతులను వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్ వ్యవసాయాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రైతాంగానికి నిత్యవసరమైన యూరియాను సరిపడా అందించకుండా ఆన్లైన్ యాప్ ల పేరుతో రైతులకు యూరియా అందకుండా చేసి సబ్సిడీని ఎత్తివేసే కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. బోనస్ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యవసాయ అధికారుల (జేడీఏ) ఆఫీసుల వద్ద ఆందోళనలు ధర్నాలు చేపట్టి వినతి పత్రాలు ఇవ్వాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర నాయకులు వి తుకారాం నాయక్, కుసుంబా బాబురావు, వక్కల కిషన్ ,ఎండి ఇస్మాయిల్, సింగతి మల్లికార్జున్ ,మాదాసు ఆదిరెడ్డి, ఇట్టమల్ల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

ప్రజాపక్షం/వరంగల్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు నిర్వహించడానికి జాతీయస్థాయిలో ఉమ్మడి వేదిక ఏర్పడినట్లు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. ఇటీవల ఢిల్లీలో వ్యవసాయ కార్మికుల గ్రామీణ పేదల సంఘాలు, నరేగా సంఘర్ష్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖ మేధావులు పాల్గొన్నారని , సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం వి బి జి రామ్ జి చట్టం రద్దు కోసం నరేగా పునరుద్ధరణ కోసం దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు మొదటి దశలో నెల రోజుల పాటు నిర్వహించడానికి కార్యక్రమం పొందించారన్నారు. ఉపాధి కూలీలకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమావేశాలు నిర్వహించి కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని, ఫిబ్రవరి 2 నరేగా 20వ వార్షికోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల ముందు ప్రతిఘటన దినంగా పాటించి ప్రదర్శనలు నిర్వహించాలని, ఫిబ్రవరి 12న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పునరుద్ధరణ కోసం సంవత్సరంలో 200 రోజులు పనులు, రోజు రూ. 700కూలీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాల సమ్మెలో పాల్గొనాలని ఉమ్మడి వేదిక ఇచ్చిన పిలుపునుజయప్రదంచేయాలనివెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/భూపాలపల్లి :భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో సోమవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్ 2026 ను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో భూపాలపల్లిలో మానవత్వ విలువలు పూర్తిగా క్షీణించాయని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు డ్రా పద్ధతిలో కేటాయించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఇళ్లను అమ్ముకున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, సీసీ రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, దబాయింపులతో పాలన సాగిస్తూ సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని, వారసత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టుల విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు.ప్రజలు కాంగ్రెస్ మోసాలను గుర్తించి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు బుర్ర రమేష్ గౌడ్, సెగ్గం సిద్ధు, మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనిశెట్టి రజిత ఆశయాలను కొనసాగిద్దాం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రముఖ కవయిత్రి అనిశెట్టి రజిత ఆరవ నెల సంస్మరణ సందర్భంగా శ్రీలేఖ సాహితీ వరంగల్ ఆమె జాపకాలను, ఆలోచనలను, అనిశెట్టి రజిత ముచ్చట్లను తలపోసుకుంటూ ఆమె ఆశయాలను కొనసాగించాలని పలువురు రచయితలు అన్నారు. రజిత ఆశయాల మేరకు లార్స్ అనాథాశ్రమంలో అన్నవితరణతో పాటు ఒక స్మృతి సంచికను ఆశ్రమంలోని ఈశ్వరమ్మ అనే వృద్ధురాలితో ఆవిష్కరింపచేసినారు. ఈ తలపోసుకుందాం కార్యక్రమంలో రజిత మిత్రులు వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, నిధి, టి.శ్రీరంగస్వామి, పల్లె సీను, కొమ్మరాజు రామలక్ష్మి, బండారి సుజాత, డాక్టర్ మురాడి శ్యామల, చందనాల సుమిత్ర, ఆకునూరు విద్యాదేవి తదితరులు రజితతో తమ కున్న అనుబంధాలను పంచుకున్నారు. అనిశెట్టి రజిత ఆశయాలను అందరికీ కొనసాగిస్తామని ప్రకటించారు.

**అనిశెట్టి రజిత స్మరణలో దుప్పట్ల పంపిణీ**

అనిశెట్టి రజిత గతించి ఆరునెలలైన సందర్భంగా రుద్రమ ప్రచురణలు, రుద్రమ సాహిత్య సామాజిక అధ్యయన వేదిక, రుద్రమ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ (రెడ్) ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే జంక్షన్ ప్రాంతంలో ఫుట్ పాత్ పైన ఉన్న అనాథలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రమ ప్రచురణల సభ్యులు కొమ్మరాజు రామలక్ష్మి, బండారి సుజాత, ఇందిర, మురాడి శ్యామల, చందనాల సుమిత్ర , ఆకునూరు విద్యాదేవి, హరిప్రియ, శ్రేయాన్సి , టి.శ్రీరంగస్వామి, పల్లె సీను, బిల్ల మహేందర్, నిధి, సత్యనారాయణ మూర్తి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ మృతికి సంతాపం

ప్రజాపక్షం/వరంగల్ : వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ(19) అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం మృతిచెందారు. తనుశ్రీ భరత నాట్యం, కూచి పూడి, కథక్ నృత్య ప్రదర్శనలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుతో పాటు పలు జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన ఇనుగాల సునీల్ కుమార్, కవిత దంపతుల పెద్ద కూతురు తనుశ్రీ కొంత కాలంగా బోన్ క్యాన్సర్ బాధపడుతున్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తనుశ్రీ భౌతిక కాయకు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సునీల్ కుమార్ కుటుంబానికి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తెలిపారు.

## అనారోగ్యంతో ఉన్న సోషల్ మీడియా నాయకుడికి పరామర్శ

ప్రజాపక్షం /సంగెం: పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం సంగెం మండలంలో పర్యటించారు. మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు చిర్ర రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి నేరుగా రాజు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

**కుటుంబ సభ్యులకు భరోసా**

రాజు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి ధర్మారెడ్డి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూస్తామని, చికిత్స విషయంలో అధైర్యపడవద్దని ఆయన సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. రాజు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం అని భరోసానిచ్చారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

ప్రజాపక్షం /రాయపర్తి : మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత దానుబాబు కుమారుడు ఐత భగవాన్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పూల మాల వేసి నివాళ్ళు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చేన్నబోయిన రవి, మచ్చ రమేష్,పిరని ప్రవీణ్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్ఫూర్తి దాయకం స్వామి వివేకానంద జీవితం

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

ప్రజాపక్షం / రాయపర్తి : స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఆయన చూపిన మార్గంలో అందరూ పయనించాలని అన్నారు. వివేకానంద సూక్తులు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. యువకులు స్వామి వివేకానందను మార్గదర్శకంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సత్యనారాయణ,సర్పంచ్ రాపాక పద్మబ్రహ్మ చారి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి,స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీనివాస్,గౌరవ అధ్యక్షుడు బొసగిరి సతీష్,యూత్ అధ్యక్షుడు చెన్నబోయిన కుమార్,ఉపాధ్యక్షుడు కత్తి సుధాకర్,కుతాటి కృష్ణమూర్తి,కోశాధికారి కత్తి రవి,ముఖ్య సలహాదారులు ,బ్రహ్మచారి,వెంకట మల్లు,శరత్,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో యువత ఓడిపోవద్దని, ప్రతి అడుగు ముందుకు వేయాలని ఏబీవీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి సాయిలు అన్నారు. సోమవారం వివేకానందుని జయంతి పురస్కరించుకొని పాపన్నపేటలోని నేతాజీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి యువకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు, యువశక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు కొండ రాములు ఏబీవీపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో మూడు దరఖాస్తులు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** సోమవారం నిజాంపేట తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మూడు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు దరఖాస్తులు భూ సమస్యకు సంబంధించి ఉండగా, మరొకటి హౌసింగ్ డిపార్ట్మెంట్ కి సంబంధించినది అన్నారు. ప్రజావాణిలో ఎంపిడిఒ రాజీ రెడ్డి, ఎఇ గణేష్, మిషన్ భగీరథ ఎఇ భిక్షపతి సంబంధిత అధికారులు ఉన్నారు.

## బహ్మోత్సవాలకు వెళ్ళేదెలా?

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** చల్మెడ కమాన్ నుండి నందగోకుల్ గ్రామం వరకు 7 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర పోసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా తిరుమల నాథ స్వామి ఆలయం వద్ద రథసప్తమి సందర్భంగా త్వరలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని రోడ్డు ఇలా ఉంటే వెళ్ళేదెలా..? అని ఇరు గ్రామాల ప్రజలు అంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వేడుకుంటున్నారు.

## గ్రంథాలయం విజ్ఞాన భాండాగారం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** గ్రంథాలయం విజ్ఞాన భాండాగారం అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండలంలోని పోడ్చన్‌పల్లిలో సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం ద్వారా నిరుద్యోగులకు వివిధ రకాల పుస్తకాలను చదువుకొని జ్ఞానం పెంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సర్పంచ్ ఎర్ర వెంకయ్య, ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, నాయకులు రజనీ కాంత్ రెడ్డి, కుమార్ గౌడ్, యాదయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానందుడి జీవితం నేటి తరానికి స్ఫూర్తి

### మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** వివేకానందుని జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్, జిల్లా టెలికాం బోర్డ్ సభ్యులు కమ్మరి శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ లో వివేకానందుడి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయవాదంతో యువతను మేల్కొల్పి సామాజిక సేవ, దేశ పునరుద్ధరణకు పిలుపునిచ్చినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా చిన్ననాటి నుండే ఆధ్యాత్మికతపై దృష్టి పెట్టిన ఆయన బోధనలు, ఆధునిక భారతంపై చెరగని ముద్ర వేసినట్లు తెలిపారు. వివేకానందుని జన్మదినాన్ని యువజన దినోత్సవంగా నిర్వహించుకుంటుండగా, అమెరికా, యూరప్ లాంటి దేశాలలో యోగ, వేదాంత తత్వాలను బోధించి హిందూ తత్వానికి, దేశానికి గొప్ప గుర్తింపు తెచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎల్లు రాంరెడ్డి, ఉప్పల మధుసూదన్, సుభాష్ చంద్రబోస్, సందీప్ కుమార్, కుడిక్యాల రాములు, అరవింద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీతో రైతులకు ప్రయోజనం



### మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఫార్మర్ రిజిస్ట్రీతో రైతులకు అధిక ప్రయోజనం ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొడకండ్లలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూరియా కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సర్పంచ్ లక్ష్మీ కొండయ్య, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అంజి యాదవ్‌తో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ప్రభుత్వ సంక్షేమ, సబ్సిడీ పథకాలు, వివిధ రాయితీలు, రుణమాఫీ సౌకర్యం తదితర పొందడానికి సులభంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీతో ప్రతి రైతుకు ఒక గుర్తింపు నెంబర్ కేటాయించనుండగా, వ్యవసాయ అధికారులకు అవసరమైన భూపత్రాలు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. అలాగే ఎరువులు పక్కదారి పట్టకుండా, సులభంగా పొందడానికి, అవసరం ఉన్న నిలువలు ఉంచడానికి వీలు ఉంటుందని తెలిపారు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.

# గిరిప్రదక్షిణతో ఆధ్యాత్మిక అనుభూతి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్ర గిరి ప్రదక్షిణతో ఆధ్యాత్మిక అనుభూతి దక్కుతుందని గురు మధనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ ఉద్బోదించారు. సోమవారం తెల్లవారు జామున నాచగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త ఆధ్వర్యంలో ప్రారంభించగా, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ స్వామివారు నడయాడిన నాచగిరి, శ్వేతగిరి కొండలు ఎంతో పవిత్రమైనవని అన్నారు. శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని వైకుంఠ ద్వారం నుండి గిరి ప్రదక్షిణ చేయడం పుణ్యకార్యం కాగా, చక్కటి ఫలితాలు ఇస్తుందని చెప్పారు. మానసిక ప్రశాంతత కోసం భగవన్నామ స్మరణ దోహదపడుతుండగా, లోక కళ్యాణార్థం చేపట్టిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. ధర్మ పరిరక్షణ వారసత్వాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. భగవంతునిపై భక్తి, సేవాభావం, మనో నిగ్రహం, దాతృత్వం, ధర్మబద్ధమైన జీవనం తదితర మానవుడిని సన్మార్గంలో నడిపిస్తాయని, పుణ్యక్షేత్రాలు, పురాతన ఆలయాలు, గోసంపద తదితర రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఉషశ్రీ రాజశేఖర్ శర్మ, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, శ్రీనివాస్, నాగరాజు గుప్త, రుద్ర శ్రీహరి, సర్పంచ్లు సారిక యాదగిరి, రవికుమార్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల శాంతి నగర్ గొత్తి కోయగూడెంలో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సంస్థ దుస్తుల పంపిణీ కార్ర్యమం నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలతో ములుగు జిల్లా పాలనాధికారి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు దివాకర టియస్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. అభయ ఫౌండేషన్ వారు అందించిన దుస్తులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ములుగు జిల్లా పాలక మండలి సభ్యులు కల్లెబోయిన సురేష్, ముస్కు గోవర్ధన్ రెడ్డి అభయ ఫౌండేషన్ వారు 20 కుటుంబాలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గాగ్గురి మహేష్, రామరాజు, కల్లెబోయిన రవి, వావిలాల రవితేజ, కిషోర్ కుమార్, గొత్తి కోయ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి

### ఎఒలావణ్య



**ప్రజాపక్షం/శివ్వంపేట :** రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్య నమోదు ప్రతీ రైతుకు తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి లావణ్య అన్నారు. సోమవారం ఎఒ లావణ్య మాట్లాడుతూ రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ జరుగుతుందని, భూమి కలిగి ఉన్న ప్రతీ రైతు తప్పనిసరిగా ప్రత్యేక రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయశాఖ ఎఇఒలకు అందించాలని ఆమె సూచించారు. రైతు విశిష్ఠ సంఖ్య నమోదుకు రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు నెంబర్, ఆధార్‌కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నంబర్ అందజేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. రైతులు వివరాలను వ్యవసాయశాఖ విస్తరణాధికారులకు అందించినట్టు అయితే 11 అంకెలతో రైతు విశిష్ఠ సంఖ్య అందజేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి

### -సర్పంచ్ సమత వేణుగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామ అభివృద్ధికి గ్రామస్థులు సహకరించాలని సర్పంచ్ నాయిని సమత వేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాగనోళ్ల ఆంజనేయులు అన్నారు. సోమవారం పాంబండ హనుమాన్ దేవాలయ వీధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సమతారెడ్డి, ఉపసర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం గ్రామస్థులందరి సహకారంతో ప్రతీవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో విధిగా ప్రతీఒక్కరు పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అన్నపూర్ణ, కుమ్మరి యాదమ్మ, గౌరయ్య, దుబ్బ బాలమణిసత్యనారాయణ, వడ్ల నర్సింహాచారి, దుబ్బ నాగరాజు, మైసయ్యయాదవ్, ఎర్ర శ్రీనివాస్, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**ప్రజాపక్షం/రామాయంపేట :** మండలంలోని ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాదికారి శ్రీరాం సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు, గర్భవతుల నమోదు, బాలింతల సంరక్షణ, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, ఆరోగ్య కార్యక్రమాలు సాదించిన ప్రగతిపై అడిగి తెలుసుకున్నారు. స్టోర్, ల్యాబ్ రూంలను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జాతీయ కార్యక్రమాలు మొత్తం 100శాతం సాదించాలని, ప్రతి నెలా టార్గెట్లు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఒ డాక్టర్ హరిప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నవ్య, డాక్టర్ రేఖ, డాక్టర్ వైశాలితో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ధాయకుడు స్వామి వివేకానందుడు

మత్తు పదార్థాలకు దూరంగా యువత ఆరోగ్యకర జీవనశైలీలో దేశనిర్మాణంలో భాగస్వాములు కావాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం, పెంపొందించడంలో స్వామి వివేకనందుడి భోదనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. వివేకనంద జన్మదిన సందర్భంగా కొత్త బాస్టాండ్ సమీపం లోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకనందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం భాధ్యత బావం పెంపొందించాలనే ఉద్ధేశ్యం ఉందన్నారు. వివేకనందుడు యువతను లక్ష్యంగా చేసుకొని సందేశాలు నేటీ సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవచేయడంలో నైతిక విలువలు బాద్యత భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. కష్టపడి పనిచేయుట ,క్రమశిక్షణ , నైతిక విలువతో ముందుకు సాగితేనే దేశాభివృద్ది సాద్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన శైలీ ,అలవర్చుకోవాలని ,శారీరక ,మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి ,జిల్లా అధికారులు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీహరి రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాఫక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలో వైకుంఠపురం ఆలయ ఆద్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీవారి రథయాత్రలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవారిని దర్శింపకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి చౌరస్తా నుంచి వైకుంఠపురం ఆలయం వరకు కళాకారుల ఆటపాటలతో దారి పొడవున రంగుల హరివిల్లులు వేస్తు రథయాత్ర కొనసాగింది. పట్టణమంతా భక్తి వాతావరణం నెలకొంది. శ్రీవారి కృపతో ప్రజలందరికి సుఖశాంతులు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్‌రెడ్డి చింతసాయినాథ్, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి , మాజీ సర్పంచ్ శ్రీదర్‌రెడ్డి ,శ్రవణ్ రెడ్డి, జలందర్ ,గొల్ల అంజనేయులు తదతరులున్నారు.

## అధికారులను కలిసిన గోపులారం సర్పంచ్



**ప్రజాఫక్షం/కొండాపూర్ :** మండల పరిధి లోని చెర్ల గోపులారం నూతన సర్పంచ్ మహేశ్వరి సతీష్, సోమవారం కొండాపూర్ తహసీల్దార్ అశోక్, మండల పరిషత్ అభివృద్ధి అదికారి సౌమ్య, కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి డిప్యూటీ తహసీల్దార్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్ప గుచ్చమందించి సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏన్నికైన సర్పంచ్ మహేశ్వరి సతీష్,కు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్ల గోపులారం ,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలకు సమన్వయకర్తల నియామకం



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎన్నికలు జరగునున్న 17 మున్సిపాలిటీలకు సమన్వయ కర్తలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్, సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావులు నియమించారు. జనవరి 12 సోమవారం నుండి నియోజకవర్గ ఎమ్మెల్యే లు ఇంచార్జీలతో కలిసి స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవాలని పార్టీ అదిష్టానం ఆదేశించినట్లు సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అద్యక్షులు ,ఎమ్మెల్యే ప్రభాకర్ పేర్కొన్నారు.

### ఉమ్మడి మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్తల వివరాలు

జహిరాబాద్ దేవిప్రసాద్,మాజీ చైర్మేన్ ఈవరెజేస కార్పొరేన్, కోహీర్, ఎం.హకీమ్, అడ్వకేట్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సదాశివపేట సఫాన్ దేవ్ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి. సంగారెడ్డి రాజనర్సు మున్సిపల్ చైర్ పర్సన్ సిద్దిపేట, అందోల్ ,/ జోగిపేట పట్లోళ్ల నరహరిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్, నారాయణఖేడ్ జైపాల్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, జిన్నారం పాల సాయిరాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, గుమ్మడిదల పట్నం మాణిక్యం డిసిసిబి (విసి), గడ్డపోతారం సోమిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఇస్నాపూర్, ఎర్రోళ్ల శ్రీనివాస్ మాజీ కార్పోరేషన్, చైర్మేన్, ఇంద్రేశం రంగినేని అఖిలాస్‌రావు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** సోమవారం నాడు సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాదురి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు,విద్యార్థులు, ప్రజాప్రతినిధులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపాటి లోపాలు కూడా తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ పరేడ్, గౌరవ వందనం ,సాంస్కృతిక కార్యక్రామాలు సమన్వయంతో సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి జాతీయ సమైకత్యను ప్రతిబింబించేలా ఉండాలని ప్రేక్షులను ఆకట్టుకునే విధంగా రూపొందించాలని అన్నారు. అలాగే పారిశుద్ద్యం ,తాగునీట సరఫరా విద్యుత్ లైటింగ్ జనరేటర్ల ఏర్పాటు, అగ్నిమాపక భద్రతా చర్యలు ,ట్రాపిక్ నియంత్రణ ,వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంలో పని చేయాలని సూచి ంచారు. అమలవుతున్న పథకాల వివరాలు , అర్హతలు ,లబ్దిదారుల ఎంపిక విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాళ్లను రూపొందించాలని అదనపు కలెక్టర్ మాదురి స్పష్టం చేశారు. బిసి సంక్షేమ అధికారి జగదీష్ ,డిఎస్పి సత్య గౌడ్, ఆర్డీఓ రాజేశ్, ఈడిఎస్సి కార్పోరేషన్ రామాచారి , సోషల్ వెల్పేర్ అదికారి అఖిలేష్‌రెడ్డి, జడ్పీడిప్యూటీ సీఈఓ పద్మ, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి జిల్లా పశు సంవర్ధక శాఖ అదికారిని వసంత కుమారితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూమిని కాపాడండి

**ప్రజాఫక్షం/పటాన్ చెరు :** మత్తంగి డివిజన్ పాటీ గ్రామ పరిధిలో గల హనుమాన్ దేవాలయానికి సంబందించిన దేవుడి మాన్యం భూమి కబ్జాకు గురువుతుందని కబ్జాకోరుల నుండి భూమిని కాపాడాలని కోరుతూ పాటి గ్రామస్థులు సోమవారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. వీరు ఈ వినతి పత్రంలో గ్రామ పరిధిలోని సర్వే నెం 197 లో ఒక ఎకరా 0.33 గుంటల భూమి హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని ,ఇటీవల కొందరు వ్యక్తులు ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఎమ్మల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ రికార్డులోను హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి భూమి రక్షణకు పాటుపడాలని వారు వినతి పత్రంలో విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రభుత్వ దేవాదాయ భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తానని తెలిపారు. అతి త్వరలో పూర్తి సర్వే నిర్వహించి భూమి రక్షణకు సొంత నిధులతో పెన్సింగ్ సైతం వేయిస్తానని హామిచ్చారు. గ్రామ మాజీ ప్రతినిధులు ,అఖిల పక్ష బృందం సభ్యులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి.

గొల్లపల్లి సర్పంచ్ గడీల శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాఫక్షం/కొండాపూర్ :** స్వామి వివేకనంద 163వ జయంతి జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంల గ్రామ యువకులు పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వామ వివేకానంద ఆశయాలను కొనసాగిస్తూ ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని నైతిక విలువలు పాటిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు



**ప్రజాఫక్షం/పటాన్ చెరు :** స్వామి వివేకనంద జయంతి సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లోని చిట్కుల్ గ్రామంలో వివేకానంద యూత్ ఆద్వర్యంలోపటాన్ చెరు మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ పాల్గొన్ని వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం సడలితే ఓటమి ప్రారంభమయినట్లే అదే ఆత్మవిశ్వాసం మనలో ఉంటే విజయం మనల్ని వరించినట్లే ఇలాంటి ఎన్నో సూక్తులు యువతకు అందించిన గొప్ప మహానీయుడు స్వామి వివకానంద అని ఆయన కొనియాడారు. ప్రపంచపటంపై భారత ఆద్యాత్మక కీర్తి పథకాన్ని ఎగరవేయడంతో పాటు దేశ యువతలో ఎంతో సూర్తి ని రగిలించిన వివేకానందుడు దేశ యువత ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదో? ఆయన స్పష్టంగా తెలియజేశారు. వివేకానందుడి మాటలు సూక్తులు ఇప్పటికి ఎప్పటికి యువతకు మార్గనిర్ధేశనం చేస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సభ్యులు నవీన్ ,సంపత్ ,డప్పు ప్రశాంత్ ,దేగల నరేష్, మాజీ ఎంపిటీసీ నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ,బ్యాగరి వెంకటేష్, అడ్వకేట్ నాగరాజు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకనంద

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాఫక్షం/పటాన్‌చెరు :** యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకనంద అని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. హిందూ సనాతన ధర్మాని యావత్ ప్రపంచడానిక చాటి చెప్పిన మహోనీయుడు స్వామి వివేకనంద అన్నారు. స్వామి వివేకనంద 164 వ జయంతిని పురస్కరించుకొని గురువారం పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారత దేశ గొప్ప తనాన్ని చాటిచెప్పారని కొనియాడారు. ఆయన పుట్టిన రోజున దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగానిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయలని, ప్రజావాణి దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండ వరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హైమావతి సంబధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అందచేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించేదిశగా అధికారులకు సూచించారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 116 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

*** నేడు జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ**

ఈనెల 13న మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆవిష్కరిస్తారని. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమీక్ష సమావేశశమందిరంలో ప్రజావాణి కార్యక్రమం ముందు జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మంగళవారం జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. దీనిలో భాగంగా మధ్యాహ్నం 2గంటలకు ఐడిఓసి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తారన్నారు. ఇందుకు అవససరమకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఎఓ రాజకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మర్కుక్ మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పా ర్టీలో చేరారు. గజ్వేల్ మాజీ ఎంఎల్ఎ తూ ం కుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ రాములుగౌడ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు బిఆర్ఎస్ నుండి కా ంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పా ర్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు నర్సారెడ్డి పార్టీకండువాకప్పిపార్టీలోకి ఆహ్వానించారు.

# ఉచిత వైద్య శిబిరం




**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని తిగుల్ సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. బాలాజీ న్యూరో గజ్వేల్ వారి సహకారంతో తిగుల్ గ్రామపంచాయతీ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ కుడిదల రజీత పర్శరాం ప్రారంభించారు. వైద్య శిబిరంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనగా వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

# జగదేవ్‌పూర్‌లో ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంటు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంటును సోమవారం డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ప్రారంభించారు. సంక్రాంతి పర్వధినం సందర్భంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నందుకు పార్టీ కార్యకర్తలను ఆమే అభినంధించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మాజీ కోప్షన్ సభ్యులు మునీర్,నాయకులుజహాంగిర్,కరుణాకర్, యాదగిరి, గాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజీ, ఆంజనేయులు, అజీస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** ముగ్గులు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, ప్రతి మహిళ తన ఇంటి ముంగిట వేసే ముగ్గుల్లో కళాత్మకత స్పష్టంగా కనిపిస్తుందని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను, గ్రామీణ కళల గొప్పతనాన్ని చాటే ముఖ్యమైన సంప్రదాయం ముగ్గులని ఆయన పేర్కొన్నారు.చక్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ఇవి మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో చక్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు చిట్టిపల్లి దేవిక మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. మహిళలకు ఇలాంటి వేదికలు కల్పిస్తే వారు తమ ప్రతిభను మరింతగా చూపగలరని ఆమె అన్నారు.ప్రముఖ సామాజికవేత్త, ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు, సామాజిక హిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత వంటి రంగాల్లో నిరంతరం సేవలు అందించడమే తమ లక్ష్యమని చెపారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు ఎంతో ఉత్సాహంగా, ఆకర్షణీయంగా రంగురంగుల ముగ్గులు వేసి అందరి మనసులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లెల స్వప్న, పద్మజారాణి, నాగలక్ష్మి , సుశీల, శ్రీధర్ స్వామి, డాక్టర్ వీరస్వామి, జె.బి. ఆర్ట్స్ అధ్యక్షులు జడల శివ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ఫౌండేషన్ కోశాధికారి కట్కూరి రమేష్ వందన సమర్పణ చేయగా, విజయవంతంగా ఈ కార్యక్రమం ముగిసింది.

# ఓటర్ల జాబితాను ప్రకటించిన కమిషనర్

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నోటిషఫకేషన్ ప్రకటించనున్న నేపథ్యంలో పట్టణంలోని ఓటర్లు నూతన జాబితను జిల్లా క లెక్టర్ కె హైమవతి అదేశాల మేరకు సోమవారం మున్సిప ల్ కమీషనర్ తన కార్యాలమంలో వార్డుల వారిగా నూతన ఓటర్లు జాబితను ప్రకటించారు. పట్టణంలోని మొత్తం ఓ టర్లు 19227 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 9348 మంది, స్రీలు 9873మంది ఉండగా హిజ్రాలు 6 ఉన్నట్లు ప్రకటించారు. పట్టణంలోని ఉన్న 20 వార్డుల్లో ఓటర్లు ఎక్కువ తక్కువగా చేయడంతో పలువురులు నాయకులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 3 వార్డులో 693 అతి తక్కువగా ఓటర్లుగాను 15 వార్డులో 1319 మంది అతి ఎక్కువగా ప్రకటించడం తో పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. 4 వార్డులో 1055 ఓటర్లు, 5 వార్డులో 1110 ఓటర్లు, 6 వార్డులో 1006 ఓటర్లు, 14 వార్డులో 1079 ఓటర్లును ,చూపిస్తు 1,2,6,7,8,9,10,11,12,16నుండి 20 వరకు కొంత తేడతో సవరిస్తు ప్రకటించడం వల్ల కొంత గందరగోళం ఏర్పడింది.కొంత మంది నాయకుల ఒత్తిడిడి మేరకె ఓటర్లు జాబిను మార్చి ప్రకటించినట్లు పలువురు అగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు మాత్రమే వార్డుల ఓటర్లు జాబితను ప్రకటించినట్లు కమీషనర్ మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం.. వివేకానందుడి

**ప్రజాపక్షం/సంగెం :** యువత ఉప్పెనలా కదిలితే సాధ్యం కానిది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తిమ్మాపురం సర్పంచ్ వేల్పుల రాజు యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం సంగెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఆశయ సాధనకు కృషి చేయాలి :** ఈ సందర్భంగా సర్పంచ్ రాజు యాదవ్ స్వామివారి చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, క్రమశిక్షణతో కూడిన లక్ష్యసాధన అలవరచుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధిలోనూ, దేశ సేవల్లోనూ యువత ముందుండాలని ఆకాంక్షించారు.

ప్రతి కార్యానికి యువత శక్తే పునాది. వివేకానందుని మార్గంలో నడుస్తూ మన గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలి." వేల్పుల రాజు యాదవ్ (సర్పంచ్)

పండుగలా జయంతి వేడుకలు : ఈ కార్యక్రమంలో సంగెం మండల సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య పాల్గొని ప్రసంగించారు. వివేకానందుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.

**పాల్గొన్న ముఖ్యులు:**

ఈ వేడుకల్లో ఉపసర్పంచ్ కొల్కనూరి స్వామి, మాజీ ఉపసర్పంచ్ దబ్బేట సారంగపాణి, గ్రామ కార్యదర్శి సుంకరి శ్రావణి, వార్డు సభ్యులు ఉడుత అనిల్, వేల్పుల మల్లేషం పాల్గొన్నారు. అలాగే మాజీ కోఆప్షన్ మెంబర్ వేల్పుల అశోక్, యూత్ అధ్యక్షులు అఖిల్, కారోబార్ మేడిది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అడ్డగట్ల రమేష్, శ్రీను, కావాటి కుమారస్వామి, మెంతుల రాజేందర్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు కోడూరి రాజు, ముక్కెర రఘు, కొల్కనూరి రాజేందర్, యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలతో సంక్రాంతి సంబరం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** ముగ్గుల పోటీలతో సంక్రాంతి పండుగ ముందే వచ్చేసినట్లుందని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్‌రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిచజేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ఆర్ వెంకట్‌లక్ష్మి కి 3 వేల రూపాయలు,ద్వితీయ బహుమతి ఆర్ విమలకు 1500 రూపాయల నగదు బహుమతులు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు సర్పంచ్ కుంచం లత వెంకట్,ఉపసర్పంచ్ ఒగ్గు రాజేష్,వార్డు మెంబర్లు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ**

చిన్నకోడూర్ మండల కేంద్రానికి చెందిన దూది బాపురెడ్డి అనారోగ్యంతో చెందగా వంగ రాజేశ్వర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన రెడ్డి రాజిరెడ్డి తల్లి చంద్రవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు.సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన బండి సత్తయ్య ప్రమాదవశాత్తు మోరిలో పడి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన పెరుమాండ్ల కవిత అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని,ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బరిగెల సాయి,మంద రిషిబాబు,వెంకటేశ్,రామచంద్రం,కనకయ్య తదితరులు పాల్గోన్నారు.

# ప్రజలు పరిశుభ్రత పాటించాలి

## మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** ప్రజలు పరిశుభ్రతను పాటించాలని,తమ ఇంటితోపాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో సోమవారం స్వచ్ఛతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. యువకులు,సిబ్బందితో కలిసి సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ గ్రామంలోని రోడ్లను ఊడ్చి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని,పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ వాణికిషన్,పంచాయతీ సెక్రటరీ విజయ్‌కుమార్,నాయకులు జెపి యాదవ్,ఫయాజ్,వార్డు మెంబర్లు,గ్రామ యువకులు,ఆశవర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి



**ప్రజాపక్షం/నెక్కొండ/వరంగల్ :** నెక్కొండ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని పలు రాజకీయ పక్షాలు వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయనను కీర్తించి కొనిఆడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడాచుయువతకు శక్తి, దేశానికి దిశభారతదేశ ఆధ్యాత్మికసామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు స్వామి వివేకానంద. ఆయన జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం మనకు గర్వకారణం. “లేచి నిలబడు, లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకు” అనే ఆయన ఉద్బోధ నేటి తరానికి దీపస్తంభంలా నిలుస్తోందని, యువతలో ఆత్మవిశ్వాసం, శాసనం, సేవాభావం నాటేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన స్వామి వివేకానందవిద్య అంటే కేవలం పుస్తక జ్ఞానం కాదు, మనిషిని మనిషిగా తీర్చిదిద్దే శక్తి అని బోధించారన్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేస్తూ చికాగో వేదికపై భారత గౌరవాన్ని ఎగరేసిన ఆయన మాటలు నేటికీ స్ఫూర్తిదాయకం. నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలతో యువత ముందుకు సాగితేనే బలమైన భారతం నిర్మాణమవుతుందన్నదని, స్వామి వివేకానంద సందేశం, ఆయన ఆలోచనలను జీవితంలో ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు.

# వివేకానంద యువతకు ఆదర్శం

**అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ**

**యువశక్తి అవార్డుకు ఎంపికైన వాసం ఆనంద్ కుమార్**



**ప్రజాపక్షం/గూడూరు:** స్వామి వివేకానంద ప్రపంచంలో ఉన్న యువతకు ఆదర్శమని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకృష్ణ తేజ అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని పేరస్కరించుకుని యువన్యాయవాదుల దినోత్సవం మహబూబాబాద్ జిల్లా బార అసోసియేషన్ న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో యువ న్యాయవాదులను యువశక్తి అవార్డులకు (లీగల్ ఎక్సెన్స్ అవార్డు 2026)కు ఎంపిక చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకృష్ణ తేజ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆలోచనలను ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువత మీద ఉందని అన్నారు.ఇప్పటి ఆయన సూక్తులు ఆయన నడిచిన మార్గం యువతకు సన్మార్గమని తెలిపారు.యువన్యాయవాదులు న్యాయవాద రంగంలో ప్రోత్సహించాల్సిన బాధ్యత సీనియర్ న్యాయవాదులు ప్రభుత్వానికి ఉందని అన్నారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు కష్ట పడి పని చేయాలని అలా చేసి న్యాయవాద వృత్తికి పేరు తీసుకురావాలని అన్నారు.ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి గూడూరు మండలం మట్టెవాడ గ్రామానికి చెందిన వాసం ఆనంద్ కుమార్కు యువశక్తి ఆవార్డును మహబూబాబాద్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తుంపిల శ్రీనివాస్ దేగల సత్యనారాయణ ఏజిపి ఆర్ ఎల్ శ్రీనివాస్ శ్రీనివాస స్వామి పిపి కొంపెల్లి వెంకటయ్య హరికృష్ణ బాలాజీ కమల్ కుమార్ బార్ అసోసియేషన్ పాల్గొన్నారు.

**గూడూరు మేజర్ గ్రామపంచాయతీలో**

## ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ తాహాసిల్దార్ నాగ భవాని ఎంపిడివో సత్యనారాయణ ఏవో అబ్దుల్ మాలిక్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కోమ్మాలునాయక్ పాల్గొని ముగ్గుల పోటీలను తిలకించారు. ఈసందర్భంగా ముగ్గుల పోటిలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా చిన్నబోయిన శ్రీదేవి ద్వితీయ బహుమతిగా జూకోజు సరిత హారిక తృతీయ బహుమతీగా శ్రావణి లావణ్యలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి ఎడ్ల నరేష్‌రెడ్డి ఉపసర్పచ్ చంటి స్వామి ఎండి రఫూల్ శివ రాత్రి సంపత్ శోభన్ రాజన్న పాల్గొన్నారు.

## వివేకానందుడే ఆదర్శం

**సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి**

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) హన్మకొండ పోస్టల్ కాలనీ లో వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమము లో పోలాడి రామారావు దుబ్బ శ్రీనివాస్ వెంకట్ రెడ్డి యాకూబ్ రెడ్డి వల్లూరి పవన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు

**భాజపా కార్యాలయంలో ..**

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పనులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వామి వివేకానంద చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువత పై ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకులు మొరుగు మల్లయ్య గుగులోత్ వినోద నల్లగొండ అనిల్ పదాల నాగరాజు చిల్పూరి శ్రీశైలం ఎలగం రవి కోరే అనిల్ వాంకుడోత్ శ్రీను దేసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కటాక్షపూర్‌లో సంక్రాంతి ముగ్గుల శోభ



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** సంక్రాంతి పర్వదినం విశిష్టత,ప్రాముఖ్యత తెలిసేందుకు కటాక్షపూర్ గ్రామంలో సర్పంచ్ షబానా గఫూర్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ పోటీలో గెలుపొందిన వారికి సర్పంచ్ షబానా గఫూర్ నగదు ప్రోత్సాహంతో సత్కరించారు. ప్రథమ బహుమతి గొట్టిముక్కుల చందన రూ.2016 లు ద్వితీయ బహుమతి అజ్మీర అఖిల రూ.1516లు తృతీయ బహుమతి కూచన హర్షిత రూ.1016 లు అందించారు.నలుగురికి కన్సోలేషన్ రూ.516ల చొప్పున ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలకు, పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహంగా రూ.216 రూపాయల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తిని మనోజ్, వార్డు సభ్యులు నూతన గంటి సతీష్, అజ్మీర రాజు నాయక్, మొగిలి, అనుషా, కవిత,సునీత నాయకులు కూకట్ల రాజన్న, పుట్ట నాగారాజు, ఒన్నల భిక్షపతి ,కిషన్, రెడ్డి సంఘ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, భూక్య రమేష్, కంది భిక్షపతి, సాదిక్,సునీల్ ఉప్పు రవి పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్**

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్నిపశ్చిమ నియోజవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా... దాస్యం విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ యువతలో స్ఫూర్తిని నింపిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. భారత దేశ హైందవ ధర్మాన్ని, భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త అని అన్నారు. మనిషికి వ్యక్తిత్వ వికాసాన్ని, సామాజిక బాధ్యతలను తన ఆచరణల ద్వారా బోధించిన మహనీయుడు స్వామి వివేకానంద అని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు దూలం వెంకన్న, జానకీ రాములు, సల్వాజీ రవీందర్ రావు, కోటేశ్వర్ రావు, ఖలీల్, మూటిక రాజు యాదవ్, బోడ దశరథం, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి లోహిత రాజు, సారం రఘు, ఆదిత్య యాదవ్, రాజ్ కుమార్, అనిల్, ఉదయ్, అభి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/వాజేడు :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద ఆదివాసీలకు దుప్పట్లు, దుస్తులను అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ, ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు టి ఎస్ దివాకర ఆదేశాలు , అభయ ఫౌండేషన్ సహకారంతో వాజేడు మండలం లోని చెరుకూరు పంచాయతీ లోని మారుమూల గిరిజన గ్రామం ములకనపల్లి గ్రామం లోనీ సుమారు 20 కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా వాజేడు ఎస్సై జక్కుల సతీష్, చెరుకూరు సర్పంచ్ వాసం రాజా బాబు, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ పసుపులేటి సతీష్ లు ఆదివాసి నీరు పేదలకు దుప్పట్లు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు మారుమూల మండలమైన వాజేడులో నీ ములకనపల్లి గ్రామం లోని నిరుపేద ఆదివాసులకు దుస్తులు దుప్పట్లు అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు, రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించటం గొప్ప విషయమని వాజేడు లో మరిన్ని మారుమూల ప్రాంతాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. 20 కుటుంబాలకు పంపిణించిన 6 కుర్తాలు 44 పిన్నోస్, 44 బ్లౌజ్ లు 16 బ్లాంకెట్స్, 44 నెక్కర్స్, 6 పైజామాలు, 26 ట్రౌసెస్.66 షర్ట్స్ తదితర రకాల దుస్తులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు పిహెచ్సి హెల్త్ అసిస్టెంట్ జయంత్ పాల్గొన్నారు.

### వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**మంగపేట :** మండలంలో బోరు నర్సాపూర్ గ్రామంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మునిగాల వెంకటేశ్వర్లు శ్రీలత దంపతుల సహకారంతో సోమవారం పలువురు వృద్ధులు, ఏ ఆధారం లేని అభాగ్యులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యంగా భావించి తమకు తోచినటువంటి సహాయం అందిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు సహకరిస్తే మా ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు సహాయ సహకారాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్, ప్రచార కార్యదర్శి గగ్గురి మహేష్ పాల్గొన్నారు.



## సర్పంచ్‌లకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల పరిధిలోని కొడవటూర్ గ్రామంలో వెలిసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో పరిసర గ్రామాల సర్పంచ్లను, ప్రజానిధులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. సన్మానం పొందిన వారిలో ఇజ్జగిరి రాములు (బండ నాగారం), ఎ.నర్సింగరావు (బచ్చన్నపేట), వినోద్ కుమార్ రెడ్డి (రామచంద్రాపురం),జెరిపోతుల రాజు (ఇటుకాలపల్లి), నర్సమ్మ (బసిరెడ్డిపల్లి), రవీందర్ రెడ్డి, వేముల నరేష్, చొప్పరి మల్లేశం, యాదగిరి, బాలమణి సతీష్, తదితరులున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సర్పంచ్లకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కరుణాకర్‌రెడ్డి, రాములు, భాస్కర్, రాజయ్య పాల్గొన్నారు.

## యువతకు వివేకానందుడే ఆదర్శం

**సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి**

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) హన్మకొండ పోస్టల్ కాలనీ లో వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద సూక్తులు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమము లో పోలాడి రామారావు దుబ్బ శ్రీనివాస్ వెంకట్ రెడ్డి యాకూబ్ రెడ్డి వల్లూరి పవన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు

## వివేకానంద మాటలు స్ఫూర్తినిస్తాయి

**వరంగల్ అదనపు డిసిపి సురేష్ కుమార్**

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** స్వామి వివేకానందుడి మాటలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని అదనపు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు సిబ్బంది వివేకానందుడు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానందుడని పేర్కొన్నారు. వివేకానందుడికి నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు డేవిడ్ రాజు, జాన్ నర్సింహులు, నాగయ్య, అంతయ్య, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీధర్, సతీష్, చంద్ర శేఖర్,ఇన్ స్పెక్టర్ మల్లయ్య,ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కట్కూరు గ్రామ పాఠశాల ఆవరణలోని వివేకానంద విగ్రహానికి కట్కూర్ సర్పంచ్ బల్ల రవీంద్రనాథ్, సోలామయిల్ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుని బోధనలు నేటి యువత దిక్సూచి వంటివని ప్రతి ఒక్కరు ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్ష నేత వేణుగోపాల్, బీజేపీ నాయకులు శ్రీనివాస్, వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బాలరాజు, ఉప సర్పంచ్ పర్శయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఓబీసీ నాయకులు రామయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నరసింహులు, శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు.